GHMC hmda TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు



బుధవారం 2-7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్






2లో

## బంగారు కిరీటంలో.. గిజిగాడి గూడు

- అద్భుతమైన నిర్మాణంలో...గూడు అల్లిక
- ఊర పిచ్చుక పోలిక..నేర్పరి నిర్మాణం

## నాయి బ్రాహ్మణుల వృత్తి దోచేద్దామని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోం...

- అన్య మతస్తులు కార్పొరేట్ సెలూన్ లను పెట్టడానికి వీల్లేదు..
- న్యాయం కోసం హై కోర్టును ఆశ్రయిస్తాం...
- నాయి బ్రాహ్మణుల సంక్షేమ విభాగం, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం. బాగయ్య...
- జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసిన నాయి బ్రాహ్మణ సోదరులు...

7లో

## ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా దొరికిన సునీత


- మూసాపేట్ సర్కిల్ సీనియర్ అసిస్టెంట్ సునీత ఆస్తి మ్యూటేషన్ కు లంచం డిమాండ్
- రూ.30, 000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

8లో

## హిమాయత్‌సాగర్‌లో దూకి యువకుడి ఆత్మహత్య

**గండిపేట్(క్రైం మిర్రర్):**

ఓ యువకుడు హిమాయత్‌సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముఖేష్ అనే యువకుడు హిమాయత్‌సాగర్ వద్దకు వచ్చాడు. అనంతరం ఎవరు చూడకపోవడంతో సాగర్‌లోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. యువకుడి శవం బయటకు తేలడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని వెలికి



తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప్పొంగుతున్న గోదావరి..!!

- మేడిగడ్డ బ్యారేజ్ వద్ద పెరిగిన వరద ప్రవాహం
- పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తగా ఉండాలని అధికారుల సూచన

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:**
జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామ పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్ వద్ద వరద ఉధృతి పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో మహారాష్ట్రలోని ప్రాణహిత



# దేశవ్యాప్త సమ్మెలో ఆశావర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఈ నెల 9వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో ఆశవర్కర్స్ పాల్గొంటారని తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాజేంద్రనగర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సబిత, లక్ష్మీరాణి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖను కలిసి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌కి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఫిక్స్‌డ్ వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26 వేలు అందించాలన్నారు. ఆశా వర్కర్స్‌ని మూడు తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఆన్‌లైన్ పని కోసం ఆశా వర్కర్స్‌కి లాప్‌టాప్స్, ఇంటర్నెట్ వసతి ప్రభుత్వమే కల్పించి శిక్షణ ఇవ్వాలన్నారు. పీహెచ్‌సీ ప్రభుత్వ ఆసుపత్రిలో విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలన్నారు. ఈ మధ్య కాలం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పాత కార్మిక 29 చట్టాలను మార్చి కార్మికులకు ఉపయోగపడే విధంగా అందుబాటులో సవరణ చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ సమ్మె నిర్వహిస్తున్నామని ఆశావర్కర్స్ అంతా పాల్గొని



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అస్మాబేగం, తపస్సు జుబేరియాబేగం, నాసియా, రైసా, బేగంవీణ, సరస్వతీ, విజయలక్ష్మీ, హైమావతి, వీరమణి, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పొంగుతున్న గోదావరి..!!

(మొదటి పేజీ తరువాయి)

నది, తెలంగాణలోని గోదావరి నదులలో వరద ప్రవాహం గత రెండు రోజులుగా స్థిరంగా పెరుగుతూ వస్తోంది. సోమవారం వరకు బ్యారేజ్ ఇన్‌ఫ్లో 8,200 క్యూసెక్కులుగా ఉండగా, మంగళవారం అది 10,300 క్యూసెక్కులకు చేరింది. ఫలితంగా మేడిగడ్డ బ్యారేజ్ లో ఎనిమిది బ్లాక్‌లకు చెందిన మొత్తం 85 గేట్లను ఎత్తివేసి అధికారులు వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బరాజ్ వద్ద నీటి మట్టం సముద్ర మట్టానికి 90 మీటర్ల ఎత్తులో ఉందని అధికారులు పేర్కొన్నారు.

**పరివాహక గ్రామాల ప్రజలకు హెచ్చరికలు**

వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుంటే, వచ్చే రోజుల్లో వరద మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలు వరద ముప్పుకు లోనవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. అంబటిపల్లి, పెద్దంపేట, లెంకలగడ్డ తదితర గ్రామాల ప్రజలకు ముందస్తు సూచనలు జారీ చేశారు. మేడిగడ్డ బరాజ్ గేట్లు పూర్తిగా ఎత్తివేయడం జరిగింది కనుక నది పక్కనకు వెళ్లకుండా ఉండాలని, ప్రత్యేకంగా జాలర్లు చేపల వేటకు వెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. వరద ముంపు ప్రాంతాలవైపు వెళ్లడం పూర్తిగా నివారించాలని సూచించారు. అధికారుల సూచనల మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యవసరం. భవిష్యత్‌లో మరింత వరద ఉధృతి పరిస్థితి దృష్ట్యా అధికారులు రెడ్ అలర్ట్ విధించారు.





# తడి, పొడి, హానికర చెత్తపై ప్రజలకు అవగాహన

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**

**గండిపేట్(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం ఉదయం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 16వ డివిజన్‌లోని లక్ష్మీనగర్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. 18వ డివిజన్‌లో ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్ దగ్గర నాలాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ సాయిబాబా, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.






# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని షాపు యజమానులు ఆర్ అండ్ బి రోడ్డును ఆక్రమించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. షాపు యజమానులు తమ దుకాణాల ముందు ఎటువంటి వాహనాలు నిలపకుండా ఉండుటకు చిరు వ్యాపారస్తుల బండ్లను లేకుండా చూసుకొనుటకు పంచాయితీ రాజ్ శాఖ వారిచే నోటీసులు జారీ చేశారని, షాపు యజమానులు ఎవరూ కూడా వెనకకు జరగకుండా ట్రాఫిక్ నకు అంతరాయం కలిగిస్తూ రోడ్డు ప్రమాదములకు కారకులు అవుతున్నారని అన్నారు . మంగళవారం రోడ్డునకు ఇరువైపులా మార్కింగ్ ఇచ్చారు. మార్కింగ్ వెలుపల ఎవరూ కూడా వాహనములు బోర్డులు ఉండరాదని తెలిపారు. తొలగించని షాపు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనాటి కార్యక్రమంలో ఎంపీడీవో సునీత ఎస్సై ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఉంటా

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్**

**గండిపేట్(క్రైం మిర్రర్):** పేద ప్రజలకు అండగా ఉంటూ వారికి సమస్యలు ఎదురుకాకుండా చూస్తామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగిగూడలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లల్లో నివాసం ఉంటున్న ప్రజలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్‌గౌడ్‌తో కలిసి మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పరిష్కరిస్తామని నిరుపేదలను ఎవరైనా ఇబ్బంది పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకోని, క్రిమినల్ కేసులు సైతం పెడతామని హామీ ఇచ్చారు. వారి ప్రధాన సమస్య వారికి ఇచ్చినటువంటి ఇండ్లను కిరాయికి ఇస్తే పట్టాలు క్యాన్సిల్ చేసి ఖాళీ చేపిస్తామని డబ్బులు గుంజడం కోసం కొంత మంది ప్రశ్నిస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ప్రభుత్వ ఇళ్లల్లో ఉంటున్న ఇలాంటి నిరుపేదలను స్వార్థం కోసం బ్లాక్ మెయిల్ చేస్త పత్రికలను అడ్డం పెట్టుకోని డబ్బులను వసూలు చేస్తున్న ముఠాకు ఎవరు కూడా సహకరించవద్దని ఇళ్లలో నివసిస్తున్న నిరుపేదలు వేడుకుంటున్నారు. ప్రతి ఒక్కరు ఈ నిరుపేదలకు అండగా, బాసటగా నిలిచి వారిని బ్లాక్ మెయిలింగ్ చేస్తున్న వారికి సహకరించవద్దని విజ్ఞప్తి చేశారు.



# బంగారు కిరీటంలో..'గిజిగాడి గూడు'

క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి: గిజిగాడు ఓ రకం పిచ్చుకలే అయిన గిజిగాళ్ళు పాములూ, ఇతర శత్రువుల బారినుండి గుడ్లనూ, పిల్లల్నీ కాపాడుకోడానికి గూళ్ళను ఇలా కట్టుకుంటాయట. కొన్నిచోట్ల ఈ గిజిగాళ్ళు కరెంటు తీగలకు కూడా వ్రేలాడే గూడును కట్టుకుంటాయి. ఈ గూళ్ళు అద్భుతంగా కట్టుకుంటాయి. కొమ్మలకు వ్రేలాడుతూ ఉండే ఈ గూళ్ళ నిర్మాణంలో, ఈ పక్షులు చూపించే సాంకేతిక నైపుణ్యం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇవి గూళ్ళు అల్లడమూ, పిల్లలకి ఆహారం నోటికందించడమూ, శత్రువులను ఎదుర్కోవడమూ, ఆటలూ పాటలూ చాలా చూడ ముచ్చటగా ఉంటాయి. ఈ గూళ్ళలో గోల గోలగా కూస్తుండే బుల్లి పిట్టలు ఉంటాయి. ఈ గిజిగాడి గూడు నింగికీ నేలకీ మధ్య వేలాడదీసిన గదులున్న చిన్న గృహంలా, ఊగుతూ ఉంటుంది. ఈ పక్షులు గూళ్ళను గుంపులుగా ఒకే చోట కట్టుకుంటాయి. పాములు, జంతువుల బారినుండి తన పిల్లలను రక్షించుకోవడానికి ఈ గూడు నిర్మించినప్పటికీ, కాకుల వలన కొంతవరకూ ప్రమాదం ఉంటుంది. శత్రువుల తాకిడి ప్రారంభమవగానే అవి ఒక్కసారిగా కూతలుపెడుతూ పారిపోతాయి. కాకులు వెళ్లిపోగానే అవన్నీ మళ్లీ ఒకేసారి తమగూళ్ళలోకి తిరిగివస్తాయి.. తల మీద బంగారు కిరీటంలా పసుపు రంగు, గడ్డమూ ముక్కూ నలుపు రంగు, రెక్కలేమో గోధుమా నలుపు రంగు చారలతో మగ పక్షులు కనిపిస్తాయి. ఆడ పక్షికి పసుపు కిరీటమూ, ముఖం మీద నలుపూ ఉండవు. చూడ్డానికి అచ్చం ఊరపిచ్చుకలానే ఉంటుంది. గిజిగాడు కట్టే గూడు ఎంతో నేర్పరితనంతో ఉంటుంది, ఒక పెద్ద ఇంజనీరు దాని పనితనంలో కనిపిస్తాడు. గడ్డిపోచలు పోగుచేసి ముక్కున కరుచుకుని వచ్చి గిజిగాడు గూడు నిర్మించి ఆడ పక్షితో కలిశాక గుడ్ల జాగ్రత్త, పిల్లల జాగ్రత్త ఆడపక్షి బాధ్యతే! కాపురానికి ఇల్లు సిద్ధం చేయడం మాత్రమే దాని బాధ్యత! గుడ్లుపెట్టాక ఆడ పక్షులు, గూటిని, పిల్లల బాధ్యతను తీసుకుంటాయి. మగపక్షులు ఈ విషయంలో మనుషులకేం తీసిపోవు, మగ మహారాజు హోదా వెలగబెడతాయి. గిజిగాళ్ళు బంకమన్నుతెచ్చిగూటిలోపలి వైపు అతికించడం ఆశ్చర్యంగా ఉంటుంది. శత్రువుల నుండి గూడునూ పిల్లల్నీ కాపాడుకోవడం, పిల్లలకు ఆహారం తెచ్చేపట్టే బాధ్యత మాత్రం ఆడ పక్షి స్వీకరిస్తుంది. మనం పక్షుల నుండి ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. మగ గిజిగాడు కట్టే గూడు ఎంతో నేర్పరితనంతో ఉంటుంది. గూళ్ళు అల్లడమూ, పిల్లలకి ఆహారం నోటికి అందించడమూ, శత్రువులను ఎదుర్కోవడమూ, ఆటలూ పాటలూ వాటికి నేర్పించడమూ అంతా మానవుల పోలికే!. పాములూ, ఇతర శత్రువుల బారినుండి గుడ్లనూ, పిల్లల్నీ కాపాడుకోవడానికి గూళ్ళను చెట్లపైనా, కరెంటు తీగలపైనా కట్టుకోవడం వాటి తెలివికి నిదర్శనం.

# మహిళలకు సాంకేతిక నైపుణ్యత శిక్షణ అవసరం







ఎన్.వై.కే అకౌంట్ ఆఫీసర్ భాను చందర్

క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి: ఖమ్మం నగరంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వేదికగా సమర్థనం దివ్యంగుల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన 3 నెలల ఉచిత కంప్యూటర్ శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెహ్రూ యువ కేంద్ర అకౌంట్స్ ఆఫీసర్ కమరతపు భాను చందర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా భాను చందర్ మాట్లాడుతూ మహిళలు దీనిలో తక్కువ కాదని అంతరిక్షాలకు సైతం పయనిస్తున్నారని. మీ కాళ్ళ మీద మీరు నిలబడాలి అంటే నైపుణ్యత చాలా అవసరమని సమర్థనం దివ్యంగుల సంస్థ 25 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం చాలా అభినందనీయమని, వారి భవిష్యత్తులో విజయం సాధించడానికి ఈ శిక్షణ ఉపయోగ పడుతుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగాలు సాధించిన వారిని ఈ సందర్భంగా అభినందించారు. సమర్థనం దివ్యంగుల సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నామని, మహిళలకు చేయూతను అందించడం లో సమర్థనం ఎపుడు ముందు ఉంటుందని వివరించారు. ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు మూడు బ్యాచ్ లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సటైల్ ఐటీ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ లు కోడిరెక్క ఉమా శంకర్, అవులూరి సౌమ్య, మేనేజర్ కల్లేపు అఖిల, అధ్యాపకులు సారిక ఉపేందర్, సతీష్ మోహన్, పువ్వాడ ఉదయ్ నగర్ యూత్ అధ్యక్షులు షారూఖ్, నెమలికొండ వంశీ తదితరులు పాల్గొన్నారు.




# ఖబర్దార్ ఆపరేషన్ ఖగార్..!

సంస్థాన్ నారాయణపూర్, జూలై 01(క్రైమ్ మిర్రర్): ఇది మా భూమి ఈ నేలలో మేము నడిచిన ప్రతి అడుగు , ప్రకృతికే వన్నె తెచ్చింది. మేము అడవికి పుట్టకపోవచ్చు , మా గళం పలికిన స్వరం అడవి రక్షణ కొరకు పలికిన స్వరం. మా శిరస్సులు దిగులుగా వంగినప్పుడు , ఈ అడవి గాలే మా ఊపిరై నిటారుగా నిలబెట్టింది. కార్పొరేట్లకు కాపు కాయడానికి వచ్చిన పోలీసులు , మా హృదయాలపై కాలు బూట్లతో తన్నారు. కానీ మా స్వభావంలో మార్పు రాలేదు. మాది మట్టి మనుషుల మానవ స్వభావం. కార్పొరేటు ప్రపంచం ఖనిజాలను తొవ్వగలదు , మానవ విలువలను కొనగలదా ? ఇది మాభూమి, మా హక్కు,మేము ఇప్పుడిప్పుడే నిద్ర లేస్తున్నాం. కార్పొరేట్ ప్రపంచం మా కళలపై మట్టి కొడుతుంటే. మేము ఓడిపోయేవాళ్ళం కాదు , దిగాజారిపోయేవాళ్ళం అంతకన్నా కాదు. మేము తరతరాల భారతీయ సంస్కృతిని కాపాడుతున్న అడవి బిడ్డలం. ఈ దేశ మూలవాసులం మేము ఆదివాసులం.



గుండమల్ల సత్యనారాయణ 8919998619

### తంగడపల్లి శాలివాహన సంఘం నూతన ఉపాధ్యాక్షులు గా ఎన్నికైన సిలివేరు చంద్రకాంత్


క్రైమ్ మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి శాలివాహన సంఘం నూతన ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సిలివేరు చంద్రకాంత్



# రాతి బండ(గుండు) మీద పడి వ్యక్తి మృతి

మోత్కూరు క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా: ఒక పెద్ద బండను బ్లాస్టింగ్ చేసి కదిలను తీసే క్రమంలో జరిగిన ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. మున్సిపల్ కేంద్రంలోని కాశివారి గూడెం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు బండను పగలగొడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు బండ మీద పడి ఎస్ కే. సలీం(30) అక్కడికక్కడే మృతిచెందాడు. మృతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాశివారి గూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి సలీం కుటుంబ సభ్యులు,బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు







## అంగన్వాడీ కేంద్రాలలో శ్యామ్,మ్యామ్ పిల్లల పెరుగుదల పర్యవేక్షణ...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** వంజరివాడ అంగన్వాడి సెంటర్ మరియు చింతకుంట వాడ అంగన్వాడి కేంద్రాలలో శ్యామ్ మరియు మ్యామ్ పిల్లల బరువులు ఎత్తులు చూసి ఎన్ హెచ్ టి ఎస్ అప్ లో ఎంట్రీ చేసి తల్లులకు అవగాహన కలిగించనైనది పిల్లలలో పోషకాహార లోపాన్ని రక్త హీనత తగ్గించడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సమ్,మరియు మామ్ పిల్లలకు బలమృతం ప్లస్ ఎగ్స్,బలమృతం పంపిణీ చేయనినది వర్ష కాలం లో బాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి పరిశుభ్రము వున్న వాటర్ తీసుకొన లి తల్లులకు వివరించనినదిఈ కార్య క్రమంలో సీడీపీవో మమత తల్లులు,గర్భిణీ,బాలింతలు పిల్లలు అంగన్వాడి టీచర్ వి.జ్యోతి,ఇంద్రజ పాల్గొన్నారు.

## అమ్మ జన్మనిస్తే.. వైద్యుడు పునర్జన్మ ఇస్తారు

**డాక్టర్ చినుకని శివప్రసాద్**

**అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డాక్టర్ చినుకని శివప్రసాద్**

**చౌటుప్పల్, జూన్ 01( క్రైమ్ మిర్రర్):** అమ్మ జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మ ఇస్తారని తెలంగాణ హోమియో డాక్టర్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని చోటా స్కూల్ లో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. సమాజంలో వైద్యుడు యొక్క పాత్ర కీలకం అని అన్నారు. విద్యార్థులను మరింత మందిని వైద్యులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయలది అని సూచించారు. సహస్ర ఫౌండేషన్ తరుపున పిల్లలందరి భవిష్యత్తులో తోడుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆయాకి ఉచిత వైద్యం అందజెస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ క్రాంతి, ఫౌండేషన్ సభ్యులు మలిగే ఉదయ్ పాల్గొన్నారు.



# పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది



**కూకట్ పల్లి, జులై 01 (క్రైమ్ మిర్రర్) :** పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పేద ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను ప్రభుత్వం తీసుకోదన్నారు. కూకట్ పల్లి లో ఉన్న నల్లచెరువులో కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఇటీవల సుందరీ కరణపనులను చేపట్టింది. ఇక్కడ జరుగుతున్న పనుల తీరును రమేష్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని వాకింగ్ ట్రాక్, జాగింగ్ ట్రాక్, గ్రీనరీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇక్కడ ఉన్న నాయకులు చెరువులు, నాళాలు, ఎఫ్ టి ఎల్ ప్రాంతాలను దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. 33 ఎకరాలు ఉన్న ఈ చెరువు ప్రస్తుతం చాలా వరకు కబ్జాకు గురైంది అన్నారు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఉన్న చెరువునైనా కాపాడాలని ఉద్దేశంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎఫ్ టి ఎల్ పరిధిలో ఎవరికైనా నిజంగా డాక్యుమెంట్స్ ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. హైడ్రా కమిషనర్ గతంలో చెరువును పరిశీలించి కబ్జాకు గురైనట్లు ధ్రువీకరించారు. నియోజకవర్గ పరిధిలోని చెరువులను ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే అధికారులకు సహకరించాలి

**పాపిరెడ్డినగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి**

**కూకట్ పల్లి, జులై 01 (క్రైమ్ మిర్రర్) :** అభివృద్ధి పనులు చేపట్టే అధికారులకు బస్తి వాసులు సహకరించాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాలతో బస్తీలోని పార్క్ సమీపంలో గల రోడ్డు నిర్మాణం కోసం అధికారులు తమ సిబ్బంది చేత మట్టి కుప్పలను ఇతర వ్యర్థాలను తొలగిస్తూ రోడ్డు వేసేందుకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్న పనులను మంగళవారం బస్తి వాసులతో కలిసి అధ్యక్షుడు చంద్రారెడ్డి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రోడ్డు పనులను సకాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. నిధులను కేటాయిస్తూ పనులను పూర్తి చేయిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, నేతలు రఘు, చారి తదితరులు పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, జులై 01 (క్రైమ్ మిర్రర్) :** ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోరాటం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఈ నెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ సమావేశ%శీ% విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేయనున్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నిజామాబాద్ లో మంగళవారం పార్టీ నాయకులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జిగా నియమితులైన టిపిసిసి ఉపాధ్యక్షులు రమేష్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం హైదరాబాదులో జరగనున్న జైబాపు జై భీమ్ జైసంవిధాన్ కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారన్నారు. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## మాస్టర్ మైండ్స్ కళాశాల లో రక్త దాన శిబిరం

**కూకట్ పల్లి, జూలై 01 (క్రైమ్ మిర్రర్) :** జాతీయ 77 వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీర్పేట్ లోని మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ఆవరణ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీమిరెడ్డి పాల్గొని కళాశాల నిర్వాహకులను అభినందించారు. 77వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవం పురస్కరించుకొని సీఏ చదువుతున్న విద్యార్థులకు సామాజిక స్పృహ కల్పించడం హర్షనీయమన్నారు. కళాశాల జోనల్ అడ్మిన్ ప్రిన్సిపల్ ఎస్ ఎం వలి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పించేందుకు మాస్టర్ మైండ్స్ కృషి చేస్తుందన్నారు. సామాజిక స్పృహను కల్పించడంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా కార్యక్రమం లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మాస్టర్ మైండ్స్ అమీర్పేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ అశోక్, రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్లు ఆయుబ్ ఖాన్, రమేష్, శ్రీనివాసరావు, జితేందర్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- లేకుంటే సెక్రటేరియట్ ను ముట్టడిస్తాం
- 72 గంటల కాలేజ్ బందును విజయవంతం చేయండి
- పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం డిమాండ్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఏళ్లకాలంగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ లో ఫీజు రియంబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలని పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల సెక్రెటరీ ముట్టడిస్తామని హెచ్చరించారు. పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కల్వకుర్తి వై ఆర్ ఎం జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో జులై 2, 3, 4 తేదీలలో 72 గంటల డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ కాలేజ్ లు యూనివర్సిటీల బందును విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలవుతున్న గాని ఇప్పుడు వరకు ఒక్క రూపాయి కూడా స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయలేదని, దీనివలన విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లడానికి సర్టిఫికెట్లు తీసుకునేటప్పుడు కాలేజీ యాజమాన్యాలు ఫీజులు అడిగితే ఫీజులు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని, కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు. లేకపోతే సెక్రటేరియట్ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ ఎం కాలేజ్ ప్రిన్సిపాల్ సదానందం గౌడ్, విద్యార్థి నాయకులు కృష్ణ, వంశీ, అంజి, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం

**కూకట్ పల్లి, జులై 01 (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం, మున్నూరుకాపు పటేల్ యూత్ ఫోర్స్ నాయకులు దాదె వెంకట్ పటేల్, బాలరాజు పటేల్, సాయి పటేల్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో మున్నూరుకాపులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని, అన్నదాతలుగా, గతంలో గ్రామాధికారులుగా (పోలీస్ పటేల్, మాలి పటేల్) విశేష సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. తెలంగాణలోని చాలా జిల్లాలలో పటేల్ గా పిలువబడుతున్న మున్నూరుకాపులను ప్రభుత్వం గెజిట్ ద్వారా అధికారికంగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయించాల్సిందిగా ఎంపీ వద్దిరాజును కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

## ఘనంగా బిజెపి నేత సురభి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు, రవి కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, జులై 01 (క్రైమ్ మిర్రర్) :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలని ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ వ్యవస్థాపకులు సురభి రవీందర్ రావు పుట్టిన రోజు వేడుకలు, ఎస్ ఎస్ డి గ్రామర్ హై స్కూల్ లో మంగళవారం ఘనంగా జరిగాయి. పుట్టిన రోజు వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు ఎం రవికుమార్ యాదవ్ లు హాజరై శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేసి, కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు నిండు నూరేళ్ళు జరుపుకుని, పార్టీ లోనూ, రాజకీయంగా ను ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





# సర్దార్ పటేల్ నగర్ లో నాలాపై కప్పు నిర్మించడం వలన కాలనీవాసులకు ఇబ్బందులు

తగిన చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులకు వినతి: మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ స్ట్రీట్ నెంబర్ 2 లో నాలా పై పైకప్పు నిర్మించడం వలన కాలనీవాసులకు ఇళ్లలోకి వర్షపు నీరుతో మురుగునీరు నీరు చేరి ఇబ్బందులు పడతారని డివిజన్ మాజీ కార్పొరేటర్ నీరుగొండ జగదీష్ గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో తాను కార్పొరేటర్ గా ఉన్నప్పుడు నాలాపై కప్పు నిర్మిస్తే ఇళ్లలోకి వర్షపు నీరు చేరి కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడు కార్పొరేటర్ శ్రవణ్ తిరిగి నాలాపై (స్లాబ్) తొలగించి మరల నూతనంగా 40 ఫీట్ల వెడల్పుతో పైకప్పు(స్లాబ్) నిర్మిస్తున్నారని దీనివల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహం పెరిగి కాలనీ లోని స్ట్రీట్ నెంబర్ 1,2, 3 లో ఉన్నటువంటి ఇళ్లలోకి నాలా లోని మురుగునీరు చేరి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. నాలాపై స్లాబు నిర్మించడం వలన కాలనీలోని 100 నుండి 150 ఇళ్ల వరకు నష్టం కలిగించే విధంగా నాలాపై స్లాబ్ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. ఈ విషయం మంగళవారం కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే జిహెచ్ఎంసి కమిషనర్, డి ఈ మహేష్ , ఈఈ ని, కలిసి అక్కడ ఎటువంటి స్లాబు మరియు ఇతర నిర్మాణం చేపట్టవద్దని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కమిషనర్ స్పందించి కాలనీ వాసులు ఎదుర్కొంటున్న నాలా సమస్యను పరిశీలించి కాలనీ వాసుల అభిప్రాయం మేరకే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని జగదీష్ గౌడ్ తెలిపారు .ఈ కార్యక్రమంలో కమల్, శ్రీధర్ రెడ్డి, జాకబ్, జలాల్ భాయ్,శ్రీకాంత్, నీలం సతీష్,విశ్వనాథం, బాబన్న, ఇర్ఫాన్,జమాల్, మధుస్వాతి, పుష్పమ్మ, అనిత, నరసమ్మ, ఏమీనా, లలిత, అనురాధ, పద్మ, బుజ్జి, రాణి, మానియమ్మ, స్వరూప, స్వప్న, మధు, ముంతాజ్,జయమ్మ,, లేఖ,అనురాధ,శిల్ప,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్ మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీల పంపిణీ

రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవికి ప్రత్యేక ధన్యవాదాలు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 01(క్రైమ్ మిర్రర్):** దాతలు అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ, రిలయబుల్ ట్రస్టు బహుకరించిన డైరీలో విద్యార్థుల రోజువారీ హాజరును, హోంవర్క్, దినచర్య వివరాలను నమోదు చేయనున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు ప్రతిరోజు విద్యార్థుల డైరీ ని పరిశీలించాలని కోరారు. డైరీలో నమోదు చేసిన ప్రకారం విద్యార్థులతో ఇంటి వద్ద హోంవర్క్ చేయించాలని పాఠాలు చదివించాలని సూచించారు దీనివల్ల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని వివరించారు. తమ పాఠశాలకు సహకారం అందించిన రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయునులు లలిత, రమాదేవి, వాణిశ్రీ, మణి, ప్రేమలత, రేష్మా బేగం, సబిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# కనిపించే దేవుళ్ళు వైద్యులు



## లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ గోవర్ధన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** సమాజంలో కనిపించే దేవుళ్ళు వైద్యుడు అని వర్గాల ప్రజలు వైద్యులను దేవుళ్లతో సమానంగా చూస్తారని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా 320ఏ గవర్నర్ లయన్ డాక్టర్ జి. మహేందర్ కుమార్ రెడ్డి పిలుపుమేరకు జాతీయ వైద్యుల దినోత్సవం హెలెన్ కెల్లర్ వారోత్సవాలు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వైద్య బృందాన్ని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కే.గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో కనిపించే దేవుళ్ళు వైద్యులని తల్లిదండ్రులు జన్మనిస్తే పునర్జన్మ నిచ్చేది వైద్యులని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ ఆమనగల్లు క్లబ్ వైద్య బృందము పేదలకు సేవలు అందిస్తూ స్వచ్ఛందంగా నిస్వార్థ సేవలు గొప్పవాని అన్నారు. లయన్స్ క్లబ్ వైద్య బృందం లయన్స్ క్లబ్ కు వెన్నెముక లాంటి వారిని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. 40 సంవత్సరాలు చరిత్ర గల లయన్స్ క్లబ్ కు వారి సేవలు చాలా ప్రశంసనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించి నిరుపేద ప్రజలకు సేవలు అందించి వారి విలువైన సమయాన్ని నిరుపేదలకు కేటాయించడం మాధవసేవా అని కొనియాడారు. అదేవిధంగా కల్వకుర్తి ప్రశాంత్ నర్సింగ్ హోమ్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.దామోదర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ వైద్యులు డాక్టర్ పి శివరాం, డాక్టర్ సి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ అఖిల్, డాక్టర్ ఎన్నం హరికాంత్ రెడ్డి, డాక్టర్ రమ్య, డాక్టర్ వీరమల్ల రంజిత్, డాక్టర్ మురళీధర్ పోలా, డాక్టర్ జంప్లా నాయక్, డాక్టర్ ఈ కృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ సంపత్ కుమార్ లను క్లబ్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గంప శ్రీను, కోశాధికారి ఎస్ శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ సభ్యులు సురేందర్ రెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేణివట్ల గ్రామ అభివృద్ధిని అడ్డుకోవద్దు : కాంగ్రెస్ నాయకులు



**నారాయణపేట, జూలై 1: ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని రేణివట్ల అభివృద్ధికి కొంతమంది అడ్డుకుంటున్నారని మంగళవారం రోజు కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అభివృద్ధి చేస్తుంటే దానిని ఓర్వలేక కొంతమంది నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డంకులు తీసుకురావాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అలాంటివి మానుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడి సహకరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. గ్రామంలో రోడ్డు వెడల్పు సంబంధించి ఎంతోమంది స్వచ్ఛందంగా వారి ఇండ్లని వారే రోడ్డుకు తొలగించుకున్నారు దాదాపుగా 40 మంది ముందుకు వచ్చి ఊరు అభివృద్ధి కోసం మేము ఎంతవరకైనా సహకరిస్తామని వారు తెలియజేశారు. ఒకరిద్దరి ఇష్టం లేకపోవడంతో వారిని ముందుకు తీసుకువచ్చి రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అన్నారు ముఖ్యంగా మద్దూర్ మున్సిపాలిటీకి ఒక కోటి 40 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడంతో అభివృద్ధి చేసుకోవాలని ప్రతి ఒక్కరిని పేరుపేరునా అడుగుతున్నామని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యాసీన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సకాలంలో ధాన్యం.. చెల్లించాలి...

**సీఎంఆర్ ధాన్యం అప్పగింత ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు మిల్లర్లను ఆదేశించారు.**





**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి మండలం కిష్టగిరి గ్రామంలోని లక్ష్మీ నరసింహా ఇండస్ట్రీస్, కొత్తకోట మండలం మమ్మలపల్లిలోని రైతు ఆగ్రో ఇండస్ట్రీస్, మరియు కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి గ్రామంలోని కొట్టం ఇండస్ట్రీస్‌లను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ సి.ఎస్. జగన్మోహన్, అసిస్టెంట్ మేనేజర్ (సివిల్ సప్లైస్) బాలు నాయక్ తో కలిసి మిల్లులను తనిఖీలు చేశారు. సీఎంఆర్ డెలివరీల ప్రస్తుత స్థితిని పరిశీలించారు. డెలివరీల ప్రక్రియను వేగవంతం చేసేందుకు మిల్లు యజమానులతో మాట్లాడి, డెలివరీలను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, డెలివరీలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. నిర్దేశిత సమయం కంటే ముందే సీఎంఆర్ డెలివరీలను పూర్తి చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు, మిల్లు యజమానులకు సూచించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి, పౌర సరఫరాల శాఖకు అందజేయడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** సైబర్ నేరాలు బాల్య వివాహాలు అపరిచిత వ్యక్తులతో స్నేహం పై జిల్లా భరోసా టీం మండల పరిధిలోని పెదనేమిల ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా భరోసా కోఆర్డినేటర్ పవిత్ర మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో అపరిచితుల స్నేహం విషయం లో చాలా జాగ్రత్తగా ఉండాలని,సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అన్నారు. బాల్య వివాహం వలన బ్రతుకు అంధకారమవుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి శివయ్య మాట్లాడుతూ విద్యార్థులు భద్రత కు బంగారు భవిష్యత్తు కు పునాదులు వేసుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండి లక్ష్య సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరికృష్ణ చారి, ఉమారాణి, వెంకయ్య, సువర్ణ లక్ష్మి ,షమీమ్ సుల్తానా, ప్రశాంతి, విజయలక్ష్మి ,సుధీర్ కుమార్ ,సైదయ్య పాల్గొన్నారు.

# ఆడబిడ్డ ఉన్నత చదువుకు ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణానికి చెందిన కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మున్సిపాలిటీ చెందిన నందిని అనే విద్యార్థిని ఎంబిబిఎస్ నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కి ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ఆయన నందిని చదువుకు ఉప్పల వెంకటేష్ రూ. 20వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పల అఖిల్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





## వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని బీబీఆర్ హాస్పిటల్ చైర్మన్ తనయుడు డా. విపిన్ కు సత్కారం

**మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య**

**బాలానగర్, జులై 01 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని బీబీఆర్ హాస్పిటల్ చైర్మన్ బి. కేశవ రావు తనయుడు డా. విపిన్ ను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య మంగళవారం ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర ఆచార్య మాట్లాడుతూ భారతదేశ ప్రసిద్ధ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త, రాజకీయ నాయకుడని, ఆయన భారతరత్న”ను కూడా అందుకున్నారు. ఆయన ప్రజలకు తన జీవితాన్ని అర్పించారు. అనేక మంది వ్యక్తులకు చికిత్స చేశారు. లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చారు. ఆయన మరణానంతరం డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జూలై 01 జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, ఆయన మహాత్మా గాంధీ వ్యక్తిగత వైద్యుడు కూడా సైన్స్, ప్రజా వ్యవహారాలు, తత్వశాస్త్రం, కళలు, సాహిత్య రంగాలలో పనిచేస్తున్న ప్రముఖ వ్యక్తిని గుర్తించడానికి అతని జ్ఞాపకార్థం బీ.సీ. రాయ్ జాతీయ అవార్డును స్థాపించారు. ఆరోగ్య రంగానికి ఆయన చేసిన కృషికి ఆనాటి నుండి ప్రతి ఏటా నివాళులు అర్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎన్. లచ్చా గౌడ్, జె.శ్రీకాంత్ గౌడ్, బీఎస్ఎస్ కుమార్, టి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి నాట్లకు తెగుళ్ల నివారణపై అవగాహన సదస్సు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసులు వరి నాట్లపై తెగుళ్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు విత్తన శుద్ధి తప్పకుండా చేసుకోవాలని అన్నారు.దుక్కి దున్నే సమయంలో జీలుగు విత్తనాలు దున్నే మడిలో వెదజల్లి జిలుగు మొలిచాక దుక్కిని దున్ని నట్లయితే అందులో ఎన్నో పోషకాలు ఉంటాయని అన్నారు. వరినాట్ల గట్లపై కలుపు నివారణ చర్యలు తప్పకుండా చేపట్టాలని అన్నారు.రైతులు సరియైన విత్తనాలను ఎన్నుకోవాలని సరియైన విత్తనాలు ఎన్నుకున్నట్లయితే అధిక దిగుబడి వస్తుందని అన్నారు. సీతారాంపురం గ్రామ రైతులు వెంటనే స్పందించి మాకు సలహాలు ఇచ్చినందుకు మండల వ్యవసాయ అధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏవో రామ్ సింగ్,జోగు మల్లయ్య,జోగు కుమార్,బండారి కిష్టయ్య, జోగు కిష్టయ్య,నోముల మల్లయ్య,బండ బీరయ్య, జోగు చిన్న కుమార్ పాల్గొన్నారు



# నాయి బ్రాహ్మణుల వృత్తి దోచేద్దామని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోం...



**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కార్పొరేట్ సెలూన్లకు తావివ్వకుండా ప్రభుత్వ పెద్దలు, అధికారులు నాయి బ్రాహ్మణులు సంక్షేమానికి కృషి చేయాలని నాయి బ్రాహ్మణ సంక్షేమ విభాగం పెద్దలు,ప్రొఫెసర్ ఎం.భాగయ్య అన్నారు. మంగళవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో స్థానిక నాయి బ్రాహ్మణ(మంగలి) సోదరులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ను కలిసి తమ వృత్తిలోకి అన్యమతస్థులు,కార్పొరేట్ సంస్థల ముసుగులో చేరదాన్ని వ్యతిరేస్తున్నట్లు విన్నవించడం జరిగింది. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ...నిజాంల కాలంలో 12 కులాలకు ఇనామ్ భూములు ఇవ్వడం జరిగిందని,ఈ 12 కులాలు వృత్తి ధర్మాన్ని నెరవేర్చే సేవ కులాలు అని గుర్తు చేశారు.ముఖ్యంగా నాయి బ్రాహ్మణులకు 5 వృత్తి ధర్మాలు ఉన్నాయని,అందులో ఒకటి క్షౌరము, మంగళ వాయిద్యం, వైద్యము, మంత్రసాని,(కాగడా) దివిటీ. ఇకపోతే నాయి బ్రాహ్మణులనీ పిలవడానికి గల కారణం పరిశీలిస్తే బ్రాహ్మణులలో సగం పనులు తామే నిర్వహిస్తాం అని అందుకే అలా పిలుస్తారన్నారు. ఉదయం లేచిన కాడి నుంచి అన్ని ముఖ్య దేవాలయాల్లో మేలుకొలుపు నుండి దివిటీ పట్టే వరకు నాయి బ్రాహ్మణుల వృత్తి అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అంతేగాక 1982 సంవత్సరంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఫెడరేషన్లుగా సాధించుకోవడంతో పాటు ఆ సమయంలో ప్రభుత్వం నుండి కుల వృత్తి కి సంబంధించిన సామాగ్రిని కూడా పొందడం జరిగిందన్నారు. ఇతర మతాలకు చెందిన కొందరు వచ్చి సెలూన్లు పెట్టుకొని నాయి బ్రాహ్మణుల వృత్తి దోచేద్దామని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేమన్నారు. ఈ విషయంలో తాము హై కోర్టును ఆశ్రయించి కోర్టు నుండి ఆర్డర్ తీసుకొస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి సిపి రెడ్డి, నాయి బ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

# వైద్యులు రోగుల గుండెల్లో నిలవాలి





**వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడమే కాకుండా, మంచి మాటలతో వారిలో మానసిక ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించాలి..**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..**

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** జూలై 1వ తేదీ జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వనపర్తి జిల్లా నర్సింగాయపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఎం సి హెచ్ లో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన మెడికోస్ బ్లడ్ డొనేషన్ క్లబ్ నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. మున్ముందు రోజుల్లో కూడా క్లబ్ తరఫున ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని వైద్య విద్యార్థులను అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడమే కాకుండా, మంచి మాటలతో వారిలో మానసిక ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందించాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేయడంతో పాటు అసలు రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్యం బాగుండేలా రెండు మూడు వైద్య సలహాలు కూడా ఇవ్వాలని చెప్పారు. ఇలా చొరవ తీసుకొని పనిచేసినప్పుడే మంచి సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. సేవలో ముందుంటే పేరు ప్రతిష్టలు వాటి అంతటవే వస్తాయని చెప్పారు. ముఖ్యంగా వైద్య వృత్తిలో ఉన్నవారు ఎక్కడ ఉన్న ఆ స్థానిక భాషను నేర్చుకోవడం చాలా ముఖ్యమని, భాష నేర్చుకోవడం ద్వారా రోగులతో సులువుగా మాట్లాడగలరని వారి బాధలను అర్థం చేసుకోగలరని చెప్పారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సమక్షంలో వైద్య విద్యార్థులు కేక్ కట్ చేశారు. నంతరం కలెక్టర్ నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కిరణ్మయి, జిజిహెచ్ సూపర్డెంట్ రంగారావు, ఇతర వైద్యాధికారులు, వైద్య విద్యార్థులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రోడ్ల అభివృద్ధి పనులను త్వరగా చేపట్టండి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్ పేట కార్పొరేషన్ నాదర్ గుల్ 27వ డివిజన్ లోని సిధార్థ నగర్ కాలనీలో అధ్వానంగా తయారైన రహదారుల అభివృద్ధి విషయంపై గతంలో మేయర్ పారిజాత నరసింహ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అందులో భాగంగా అప్పుడు మంజూరైన 50 లక్షల నిధులతో రోడ్లను అభివృద్ధి చేయాలంటూ బడంగ్పేట్ కార్పొరేషన్ డి ఈ ని కలిసి కోరడం జరిగిందని మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఉట్టి శివ, మధుసూదన్ రెడ్డి, యాదయ్య, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్ ప్లైఓవర్‌పై పోలీసులను ఢీకొట్టిన డీసీఎం.. తీవ్రంగా గాయపడిన ఎస్ఐ. వెంకటేష్

**బాలానగర్, జులై 01 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ ప్లైఓవర్ పై ఓ గుర్తు తెలియని పాదచారుడని కారు ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. సమాచార అందుకున్న ప్రమాద ఘటనను పంచనామా చేస్తున్న ప్రొబేషనరీ సబ్ ఇన్‌స్పెక్టర్ (శిక్షణలో ఉన్న ఎస్ఐ) ఎస్.వెంకటేశంను డీసీఎం ఢీ కొట్టింది. సీఐ నరసింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ ప్లైఓవర్ పై ఓ గుర్తు తెలియని పాదచారుడని కారు ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందారు. ప్రమాద ఘటనను పంచనామా చేస్తున్న ప్రొబేషనరీ సబ్ ఇన్‌స్పెక్టర్ (శిక్షణలో ఉన్న ఎస్ఐ) ఎస్.వెంకటేశంను డీసీఎం ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో ఎస్ఐ రెండు కాళ్లు విరిగిపోయాయి. అతడిని చికిత్స నిమిత్తం నగరంలోని మాదాపూర్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు. బాలానగర్ పోలీసులు, స్థానికులు కలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున 3 .10 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి బాలానగర్ ప్లైఓవర్ నుంచి కూకట్‌పల్లి వైపు నడుచుకుంటూ వెళు తున్నాడు. బోయిన్‌పల్లి వైపు నుంచి వచ్చిన కారు (%ఝా08ఖజు% 1029) పాదాచారుడిని ఢీకొట్టింది. ఈ సంఘటనలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని ప్రయాణికులు బాలానగర్ పోలీసులకు సమాచారం అందించారు. ప్రొబేషనరీ ఎస్ఐని ఢీకొట్టిన డీసీఎం బాలానగర్ ప్లైఓవర్ పై జరిగిన ప్రమాదం సంఘటనను పంచనామా చేసేందుకు ప్రొబేషనరీ ఎస్ఐ ఎస్ వెంకటేశం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రొబేషనరీ ఎస్ఐ వెంకటేశంను బోయిన్‌పల్లి వైపు నుంచి వేగంగా దూసుకువచ్చిన డీసీఎం (TS 12UD3937) అతని ఢీకొట్టింది. ఈ ఘటనలో అతడి రెండు కాళ్లు విరిగిపోయాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం నగరంలోని మాదాపూర్ యశోద ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ప్రొఫెషనల్ ఎస్సై వెంకటేష్ ను బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏసిపి నరేష్ రెడ్డి, బాలానగర్ సీఐ నరసింహారాజులు పరామర్శించారు. ప్రొఫెషనరీ ముగిసింది.. పోస్టింగ్ వచ్చే సమయానికి ప్రమాదం బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ప్రొబేషనరీ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ వెంకటేశంకు జూన్ 30తో ఆరు నెలల ప్రొబేషనరీ కాలపరిమతి ముగిసింది. జులై నెలలో పోస్టింగ్ రానున్న నేపథ్యంలో ఈ ప్రమాదం సంభవించింది. అతడి పై ఎన్నో ఆశలు పెట్టుకుని వెంకటేశం కుటుంబ సభ్యులకు నిరాశ వచ్చి పడింది. ఇదిలా ఉండగా చికిత్సలో ఉన్న వెంకటేశంకు పోలీస్ ఉన్నతాధికారులు పోస్టింగ్ ఇస్తారా, లేక వెయిటింగ్ లో పెడతారా అని వేచి చూడాల్సిందే.







# ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా దొరికిన సునీత

**కూకట్ పల్లి, జులై 01 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట సర్కిల్ సీనియర్ అసిస్టెంట్ సునీత మంగళవారం లంచం తీసుకుంటూ ఓ ప్రభుత్వ అధికారి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) చేతికి చిక్కిన ఘటన కూకట్‌పల్లి జోనల్ పరిధిలోని మూసాపేట సర్కిల్ లో చోటు చేసుకుంది. ఏసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఓ వ్యక్తి తన ఆస్తి మ్యుటేషన్ నిమిత్తం మూసాపేట సర్కిల్ ఆస్తి పన్ను విభాగంలోని సీనియర్ అసిస్టెంట్ సునీతను సంప్రదించాడు. ఆమె ఆస్తి మ్యుటేషన్ పత్రాలు ఇచ్చేందుకు బాధితుడి నుండి రూ. 80 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా అతను ఆమెను బ్రతిమిలాడటంతో రూ. 30 వేల రూపాయలకు తగ్గేది లేదంటూ తెగేసి చెప్పింది. ఆమె వేధింపులు తట్టుకోలేక బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించగా ఈ మంగళవారం మధ్యాహ్నం సునీతకు బాధితుడు డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెండ్ గా పట్టుకున్నారు. ఆమె నుండి రూ. 30 వేల రూపాయలు, బాధితుడి ఫైల్ స్వాధీనం చేసుకుని ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారని అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ శ్రీధర్ తెలిపారు.

# గుండాల మండలం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రత్యేక అధికార సూచనలు

**గుండాల క్రైమ్ మిర్రర్ యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి పద్మావతి మాట్లాడుతూ నాణ్యమైన సిమెంటు నాణ్యమైన ఐరన్ రాడ్లను వాడాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే వ్యాపారస్తులు సిమెంటు, ఐరన్ రాడ్లు,ఇసుక,ఇటుక, లబ్ధిదారులకు అందించాలని అన్నారు. పేదవారి ఇంటి కల నెరవేరుతుందని త్వరగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టి ఇంటి బిల్లు తీసుకోవాలని అన్నారు. ఇండ్ల నిర్మాణం చేపట్టే మేస్త్రీలను వారి యొక్క రేట్లు అడిగి తెలుసుకున్నారు. సీకు సిమెంటు వ్యాపారులను కూడా వారి యొక్క రేట్లు అడిగి తెలుసుకొని వారికి కూడా కొన్ని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్. హరికృష్ణ, ఎంపీడీవో దేవేందర్ రావు, ఎంపీఓ ఎంఏ సలీం, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, ఏఎస్ఐ ప్రకాష్ గ్రామపంచాల సెక్రటరీ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన పెంచుకోవాలి : బడంగ్పేట్ కమిషనర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం నాడు బడంగ్ పేట్ నగర పాలక సంస్థ కమిషనర్ సరస్వతి ఆధ్వర్యంలో 30వ రోజులో భాగంగా పరిశుభ్రత, వ్యర్థాల విభజనపై, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ సరస్వతి మాట్లాడాతూ ఆరోగ్యకర జీవన విధానంపై ప్రతి ఒక్కరు అవగాహన ఏర్పరచుకోవాలని, అలాగే బోనాల పండుగా వస్తున్న సందర్భంగా వీధి దీపాలు సరిగా ఉన్నాయ లేదా, బడంగ్ పట్ మున్సిపల్ పరిధిలోని అన్ని దేవాలయాల దగ్గర పరిశుభ్రత ఏర్పాట్లకు చర్యలు తీసుకోవడం, వర్షాకాలం దృష్ట ప్రతి రోజు సానిటేషన్ చేయడం అలాగే రోడ్డు మధ్యలో ఉన్న గుంతలను పూడ్చుటకు తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఎంసి జాన్ కృపాకర్, డి ఈ వెంకన్న, సానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, మెప్మా శంకర్, ఈ ఈ మౌనిక, వార్డు ఆఫీసర్లు, సానిటేషన్ సిబ్బంది, ఆర్పీలు లు, ఎస్హెచ్జి, మహిళలు పోల్గోన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ట్రస్మా జిల్లా కమిటీ

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** తెలంగాణ రికగ్నైజెడ్ స్కూల్ మేనేజ్మెంట్ నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జూలై రెండో శనివారం భువనగిరిలో నిర్వహించనున్న విద్యా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరారు. అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాసనసభ్యులు అనిల్ కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు,జిల్లా అధ్యక్షులు పాలకూర వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు,కోశాధికారి పాండు,సలహా దారులు రంగా రావు,పట్టణ అధ్యక్షులు కాటా చిన్నప్ప,వివిధ పాఠశాల కరెస్పాండంట్ లు సింగన బోయిన సత్యనారాయణ, పూర్ణచందర్,కసుల వెంకన్న ,చిన్నన్ సురేష్, తోటకూర యాదయ్య పోచంపల్లి చారి, తదితరులు పాల్గొన్నారు

